


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 2 జనవరి 2025 8 పేజీలు


# నయా జోష్‌తో...






# నూతన సంవత్సరానికి ఆహ్వానం..



- అంబరాన్నంటిన న్యూ ఇయర్ సంబరాలు..
- ఆట పాటలతో హెూరెత్తించిన యువత..
- ఆలయాలకు పెరిగిన భక్తుల తాకిడి...
- వేడుకలు శృతిమించకుండా కట్టడి చేసిన పోలీసులు..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను నూతన ఉత్సాహంతో చిన్న పెద్ద తేడా లేకుండా ఫుల్ జోష్ గా జరుపుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, కేరింతల మధ్య పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరం 2025 కు ఘనంగా స్వాగతం పలికారు. గడిచిన సంవత్సరం మిగిల్చిన జ్ఞాపకాలు, అనుభవాలను గుర్తు చేసుకుంటూ.. 2025 ప్రశాంతంగా సాగాలని, అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుతూ కొత్త ఏడాదికి స్వాగతం పలికారు.

2లో..

## రాజన్న భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తాం

### - ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్

### - ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**సూర్య వేములవాడ**




నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వారికి ఆశీర్వచనం గావించగా, ఈఓ వినోద్ రెడ్డి శాలువాతో సత్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ (మిగతా 2లో)

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ



**సూర్య మల్యాల ..**

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని నూతన సంవత్సర సందర్భంగా బుధవారం చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ (మిగతా 2లో)

# నయా జోష్ తో.. నూతన సంవత్సరానికి ఆహ్వానం..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మంగళవారం సాయంత్రం నుండి చికెన్ సెంటర్లు, బేకరీలు, మద్యం దుకాణాలు, కిక్కిరిసిపోయాయి. అర్ధరాత్రి వరకు సరదాగా గడిపి గడిపి రాత్రి 12 గంటలకు కేక్ కట్ చేసి న్యూ ఇయర్ కి వెల్కమ్ చెబుతూ సందడి చేశారు. హ్యాపీ న్యూ ఇయర్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. కేకులు తినిపించ ుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియ జేసుకున్నారు. మహిళలు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఇళ్ల ముందు వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి.

**కొత్త సంవత్సరం.. కొత్త కోరికలు..**

కొత్త సంవత్సరం వేళా ఆలయాల్లో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. ప్రభుత్వం నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం సెలవు దినం ప్రకటించ డంతో భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు



పోటెత్తారు. జిల్లాలోని పలు ఆలయాలకు ఉద యం నుండే భక్తులు చేరుకొని అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. నూతన సంవత్స రంలో తమ కోరికలు తీరాలని భగవంతుని ప్రార్థించారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు.

**పోలీసుల స్పెషల్ డ్రైవ్..**

డిసెంబర్ 31 వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, వేడుకలు శృతిమించకుండా పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారి కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. రాత్రి 10 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు ప్రధాన కూడలిలతోపాటు వీధులలో గస్తీ నిర్వహించారు. డిజె సౌండ్ పెట్టిన, భారీ శబ్దారాలతో టపాసులు కాల్చిన కఠిన చర్యలు తీసుకుంటామని ముందే హెచ్చరించారు. పోలీసుల ముందస్తు హెచ్చరికలతో యువత జాగ్రత్తలు వహించగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావర ణంలో న్యూ ఇయర్ వేడుకలు జరిగాయి .ప్రజల ంతా తమ ఇండ్లలోనే కుటుంబ సభ్యులతో ఆనందోత్సవాల మధ్య నూతన సంవత్సర వేడు



కలు జరుపుకోవాలని పోలీసు అధికారులు సూచించారు.

**పెద్ద మొత్తంలో అమ్ముడుపోయిన మద్యం, మాంసం**

ఏడాది చివరి రోజు అయిన డిసెంబర్ 31 న ఉమ్మడి జిల్లావ్యాప్తంగా భారీగా మద్యం, మాంసం అమ్మకాలు జరిగినట్లు తెలుస్తుంది. గతంతో పోలిస్తే ఈసారి మద్యం అమ్మకాలు పెరిగినట్లు వైన్స్ షాప్ యాజమాన్యాలు సైతం చెబుతున్నాయి. రోజువారి సాధారణ అమ్మకాలు కంటే డబల్ స్థాయిలో మద్యం అమ్మకాలు జరిగాయి. దీంతో నూతన సంవత్సర వేడుకలు తెలంగాణ ఎక్సైజ్ శాఖకు భారీగా ఆదాయాన్ని తెచ్చి పెట్టినట్లు తెలుస్తుంది. అలాగే మాంసం విక్రయాలు కూడా జోరుగా సాగినట్లు వ్యాపారులు తెలిపారు. అర్ధరాత్రి వరకు మాంసం కోసం గిరాయికి కొనసాగింది. పలు రెస్టారెం ట్లలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పలు ఆఫర్లు ఇవ్వడంతో వ్యాపారాలు జోరుగా కొనసాగాయని సంతోషం వ్యక్తం చేశారు.



## ఎస్ ఎల్ పి పదోన్నతి పత్రాలను అందజేసిన ఆర్జీ-2 జీఎం వెంకటయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 ప్రాజెక్ట్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు కృషి భవన్ నందు ఎస్ఎల్ పి పదోన్నతి పత్రాలను ఏరియా జనరల్ మేనేజర్ బండి. వెంకటయ్య అందజేశారు. ఆర్జీ-2 ఏరియాలో పని చేస్తున్న 56 మంది ఉద్యోగులకు ఈ సంవత్సరం సర్వీస్ లింక్డ్ ప్రమోషన్ పదోన్నతులకు సంబంధించిన పత్రాలను ఇస్తున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకట య్య తెలిపారు. అలాగే మన ఆర్జీ-2 ఏరియా కు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో సాధిస్తూ యంత్రాల పని గంటలకు పూర్తిగా వినియోగి ంచాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, అధికారుల సంఘం ప్రతినిధి నర్సింహులు, ఓసీపీ-3 ప్రాజెక్ట్ అధికారి సుంకరి. మధుసూదన్, ఎస్ఓటు జియం ఏం.రాముడు, ఏరియా ఇంజనీర్ నరసింహారావు, డిజిఎం పర్సనల్ %డ% అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, ఓసీపీ-3 మేనేజర్ భారత్ కుమార్, సంక్షేమాధికారి రాజు, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ట్రేడ్ యూనియన్ నాయకులు, అధికారులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికునికి తీవ్ర గాయాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామానికి చెందిన వడ్లకొండ నారాయణ గౌడ్ అనే గీత కార్మికునికి చెట్టు పై నుంచి మంగళవారం సాయంత్రం పడగా తీవ్ర గాయాలయ్యాయి. వివరాలకు వెళ్తే వృత్తిలో భాగంగా నారాయణ గౌడ్ తాటి చెట్టు ఎక్కుతుండగా మోకు తో పాటు కాలు జారడం తో అదుపుతప్పి కింద పడిపో యాడు. దీంతో నారాయణ యొక్క తొంటి ఎముక విరగడం జరిగింది. నారాయణను హుటా హుటిన గౌడ సంఘం సభ్యులు మరియు చుట్టుపక్కల రైతులు ఆస్పత్రికి తరలించారు. గాయపడ్డ నారాయణ కు ప్రభుత్వపరంగా నష్టపరిహారం చెల్లించాలని గౌడ సంఘం నాయకులు కోరారు.



## సింగరేణి సంస్థలో పాత పనివేళలు కొనసాగించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణిలో పాత పద్ధతిలోనే కొనసాగించాలని ఐఎన్టియుసి కేంద్ర కార్య దర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గని ప్రాజెక్టు అధికారికి వినతి పత్రం అంద జేశారు. కార్మికుల పని వేళల్లో మార్పుల గురించి ఆలోచన చేసి మార్చే యత్నం విరమించుకోవాలని కోరారు. ఇప్పుడున్న పనివేళలు మాత్రమే అనుకూలంగా ఉన్నాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. పాత పద్ధతిలోనే పనివేళలను కొనసాగించాలని కోరు తూ ఓసీపీ-1 సైట్ ఆఫీస్‌లో ఐఎన్టి యుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో సంతకాల సేక రించిన వినతి పత్రాలను ప్రాజెక్టు అధికారి రాజశేఖర్,గని మేనేజర్ ఉదయ్ హరిజన్ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గని ఫిట్ కార్యదర్శి వెంకటస్వామి తో పాటు నాయకులు ఎం.ప్రభాకర్ రెడ్డి, ఆనంద్, సంజీవయ్య, కనకసేనారెడ్డి, బాల అంకుశం, రాజిరెడ్డి, సమ్మిరెడ్డి, సాంబయ్య, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆస్తుల పరిరక్షణ మనందరి బాధ్యత

### -ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 ఏరియా సెక్యూరిటీ విభాగం డిస్ట్రిబ్యూషన్ పాయింట్ వద్ద ఏరియా జనరల్ మేనేజర్ బండి.వెంకటయ్య సెక్యూరిటీ సిబ్బంది తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశములో వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. విధినిర్వహణలో సెక్యూరిటీ సిబ్బంది విధులు, క్రమశిక్షణ, ఆస్తుల పరిరక్షణ తదితర విషయాలపై మాట్లాడారు. సెక్యూరిటీ సిబ్బంది సింగరేణి ఆస్తుల పరిరక్షణలో అప్రమత్తతో వ్యవహరించాలని, క్రమశిక్షణ కలిగిన సెక్యూరిటీ సిబ్బంది ఇతర ఉద్యోగులకు ఆదర్శవంతంగా ఉండాలని జీఎం అన్నారు. చెక్ పోస్టుల వద్ద కోల్ ట్రాన్స్ పోర్ట్, సీ.హెచ్.పి ల వద్ద, ఓపెన్ కాస్ట్ గనుల వద్ద సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తంగా లేకపోతే దాని యొక్క ప్రభావం ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా పై పడే అవకాశం ఉంటుందని వారు అన్నారు. అలాగే విధులకు వచ్చేటప్పుడు ఇంటి వద్ద నుండి డ్యూటీ సమయానికంటే ముందుగానే బయలుదేరి విధులకు హాజరు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం ఏం.రాముడు, ఐఈడీ డీజీఎం మురళీకృష్ణ, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, జమేదార్లు సంపత్, విజయ్ కుమార్, అబ్దుల్ మజీద్, ఎస్%డ%పిసి సెక్యూరిటీ సిబ్బంది, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## రాజన్న భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. శ్రీ పార్వతీ- పరమేశ్వరుల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, పాడి పంటలతో రైతులు విరాజిల్లాలని రాజన్నను దర్శించుకుని వేడుకోవడం జరిగిందని అన్నారు. కోడెను కడితే కోరిన కోరికలు తీర్చే దేవుడిగా ప్రసిద్ధిగాంచిన రాజన్న ఆశీస్సులతో ఆలయ అభివృద్ధితో పాటు పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కొలువు దీరిన వెంటనే రూ.127 కోట్లతో పనులకు శ్రీకారం చుట్టామని, పనుల్లో ఎలాంటి అవంతరాలు చోటు చేసుకోకుండా త్వరగా పూర్తయి భక్తులకు మెరుగైన వసతులు కలిగేలా చూడాలని స్వామివారితో పాటు అమ్మవారిని ప్రత్యేకంగా వేడుకున్నట్లు తెలిపారు. తదనంతరం ప్రజలందరికీ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ

(మొదటి పేజీ తరువాయి)

విప్ ఆది శ్రీనివాస్ ధర్మపురి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వేరువేరుగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అధికారులు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగానూతన సంవత్సరంలో దేవుడు ఆశీర్వాదంతో నియోజకవర్గంలోనిప్రజలందరూ సుఖ, సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ వి అంజయ్య హరి హరినాథ్ చెక్క అశోక్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ , మాజీ జెడ్పిటిసి దారం ఆది రెడ్డి ,జిల్లా యువత అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ యువజన మండల అధ్యక్షులుశనిగారపు తిరుపతి , మ్యాక లక్ష్మణ్, రాజనర్సింగరావు చిలువేరి నారాయణ, కోలాకాని మారుతి, మారంపల్లి గంగాధర్ అనిల్ నాగులపేట సంజీవ్ నక్క అనిల్ గుర్రం సాయి శ్రీకాంత్ ,బండి రవి ఓల్లాల మల్లేశం నల్లపు, మల్లేశం తదితర నాయకులు పాల్గొన్నారు

## భీమా కోరేగావ్ మృతులకు నివాళులు

**సూర్య, హుజురాబాద్**



మహారాష్ట్రలోని భీమా కోరేగావ్ లో పీష్వాల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మహార్ మృతులకు బుధవారం హుజురా బాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మాల మహానాడు నాయకులు నివాళులు అర్పిం చారు. భీమా నది ఒడ్డున జరిగిన యుద్ధంలో 12 మంది మృతి చెందారని, మృతి చెందిన ముహర్లకు బ్రిటిష్ ప్రభుత్వం స్మారక స్థూపం నిర్మించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు సొల్లు బాబు, పాక సతీష్, పసుల స్వామి, సందేల వెంకన్న, చౌడమల్ల నరేష్, కోడం నరిసింగం, ఆకునూరి అచ్యుత్, సాగర్, కోటీశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఈత చెట్టుపై నుంచి కిందపడి గీత కార్మికుడు

**సూర్య - మానకొండూర్ :**



ఈత చెట్టుపై నుంచి కిందపడి గీత కార్మికుడికి కాలు విరిగింది. ఈ ఘటన మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు, బాధిత కుటుంబీకుల కథనం మేరకు గ్రామానికి చెందిన మొగిలిపాక తిరుపతి గౌడ్ కులవృత్తిలో భాగంగా బుధవారం ఈత చెట్లను గీసేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో ఈత చెట్టు పైకి ఎక్కి గీస్తుండగా అదుపుతప్పి కిందపడిపోయాడు. ఈ ప్రమాదంలో తిరుపతి గౌడ్ తీవ్రంగా గాయపడ్డాడు. ఎడమ కాలు విరిగింది.పరిస్థితిని గమనించిన తోటి కార్మికులు చికిత్స కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్సను అందిస్తున్నారు. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబానికి చెందిన తిరుపతి గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు ఎరుకల శ్రీనివాస్ గౌడ్ కోరారు.

# ప్రభుత్వం బీసీల వాటా తేల్చాల్సిందే

**- పరిష హనుమాన్లు**

**సూర్య సిరిసిల్ల టౌన్**




బీసీ కుల గణన చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పరిష హనుమాన్లు ప్రభుత్వాన్ని కోరారు.సిరిసిల్ల పట్టణంలోని బీసీ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పరిష హనుమాన్లు మాట్లాడుతూ బీసీల అభ్యున్నతి కోసం కులగన చేపట్టాలని లేకపోతే పోరాటాలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.బీసీ కులగన చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని అన్నారు.ప్రభుత్వ స్పందించి వెంటనే బీసీల వాటాను తేల్చాలని డిమాండ్ చేశారు. కొంతమంది బీసీలను అడ్డుపెట్టుకొని రాజకీయ పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. బీసీల 42 శాతం రిజర్వేషన్లపై అపోహలను తొలగించాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని అన్నారు.బీసీ ఉద్యమాలకు కవిత నాయకత్వం, పెత్తనం అవసరం లేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ పేరిట కామారెడ్డిలో 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో కల్పిస్తామని మేనిఫెస్టోలో పేర్కొందన్నారు. దానికి అనుగు ణంగానే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టిందని అమలు చేయ డమే మిగిలి ఉన్నదని పర్శ హన్మాండ్లు అన్నారు.కులగణనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారని కొందరు కాంగ్రెస్ మంత్రులు, ప్రతిపక్ష నాయ కుడు కేసీఆర్, కిషన్ రెడ్డిలు కులగణ నలో పాల్గొనలేదని అన్నారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వీరబోయిన మల్లేష్ యాదవ్,పట్టణ అధ్యక్షుడు తడ్క కమలాకర్, నాయకులు తోట్ల రాములు యాదవ్, బచ్చు ప్రసాద్,తిరుపతి, నల్ల శ్రీకాంత్, కొండా విజయ్, బోయిని శ్రీనివాస్, తడక శశికుమార్, శ్రీధర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ 'ఆది' ఆపన్నహస్తం

**- కిడ్నీ వ్యాధి బాధితుడికి రూ.6 లక్షల ఎల్ఓసి అందజేత**

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలోని భగవంతరావు నగర్ చెందిన పందుగ సంతోష్ కిడ్నీ సంబంధిత వ్యాధి బారిన పడగా, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆపన్నాహస్తం అందించారు.గత కొంతకాలంగా పందుగ సంతోష్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా, సంబంధిత సమస్యపై వైద్యులను సంప్రదించగా కిడ్నీ మార్పిడి చేయవలసిందిగా వైద్యులు సూచించారు. అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే, తక్షణమే స్పందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశించారు. ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు 6 లక్షల రూపాయలను మంజూరు చేపించి, ప్రభుత్వ విప్ స్వయానా బాధితుడి ఇంటికి వెళ్లి అందజేసి, భరోసా కల్పించారు.

## భేతేస్తా చర్చిలో నూతన సంవత్సర వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలోని భేతేస్తా చర్చిలో నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సిరిసిల్ల పట్టణంలోని బి వై నగర్ బెత్లెస్థ చర్చిలో కొత్త సంవత్సరం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాల్ని నిర్వహించారు.పాస్టర్ జాన్ హైజాక్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా నూతన సంవత్సర కేక్ కట్ చేసి,కొత్త సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పిసిసి కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరు బాలరాజు,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూర దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా న్యూఇయర్ వేడుకలు

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం మరిమడ్ల అంథోనీ మినిస్ట్రియల్ చర్చిలో బుధవారం న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.న్యూ ఇయర్ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి శుభకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుమ్మరి సునీత దిలీప్, పాస్టర్ జీవరత్నం, ప్రేమల, జింక సుధాకర్, రాజేందర్, దేవయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో న్యూ ఇయర్ సెలబ్రేషన్

**సూర్య బోయినపల్లి**




మండలం తడ గొండ గ్రామ శ్రీ రాజరాజేశ్వర మున్నూరు కాపు సేవ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. మున్నూరు కాపు సంఘం భవనం వద్ద కేక్ కట్ చేసి గ్రామ ప్రజలకు, సంఘ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మినుకుల శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా 'సూర్య' దినపత్రిక

**- సూర్య నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్ ఐ ఎల్. శ్రీకాంత్**

**సూర్య గంభీరావుపేట**




ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఎప్పటికప్పుడు సూర్య దినపత్రికలో వార్తలు ప్రచురిస్తూ పాఠకుల ఆదరణ అభిమానాలు పొందుతుందని గంభీరావుపేట ఎస్సై ఎల్. శ్రీకాంత్ అన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సూర్య దినపత్రిక 2025 నూతన క్యాలెండర్‌ను ఎస్ఐ ఎల్. శ్రీకాంత్, గంభీరావుపేట సూర్య విలేఖరి బొంగు మల్లేశం యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా ప్రజా సమస్యలను, సంచలన కథనాలను సమాజాన్ని చైతన్యపరిచే కథనాలు ఎన్నో ప్రచురిస్తూ సూర్య దినపత్రిక ముందుకెళ్తుందని అన్నారు. భవిష్యత్తులో సూర్య దినపత్రిక మరింత ముందుకెళ్లాలని ఆకాంక్షించారు.

## ఘనంగా ఆంగ్ల సంవత్సర వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



ఆంగ్ల సంవత్సర ప్రారంభం సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని పలు చర్చిలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. రంగాపూర్ లోని కల్వరి టెంపుల్ చర్చిలో ఫాదర్ పిఆరో నెల్సన్ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. పలువురికి చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు నవీన్ డేనియల్, ప్రసాద్ నెల్సన్, ఏలిజబేత్, అమూల్య, విల్సన్, పౌలు, దేవయ్య, చొక్కయ్య, రమేష్, అనిల్, ఆశోక్, ఆశీర్వాదం, సుమలత, పూలమ్మ, హేమ, విష్ణు, హర్షవర్షన్, కిరణ్ తేజ్ తదితరులు హాజరయ్యారు.

## అయ్యప్ప స్వామి పడిపూజ

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి పడిపూజ అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. స్వాములు పురవీధుల్లో స్వామివారి శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం స్వామివారి మహా పడిపూజ స్వామివారికి అభిషేకం మెట్ల పూజ నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో



గురుస్వామి తిరుపతి స్వామి, రాజేష్ స్వామి, ముత్యం స్వామి, స్వాములు, అరవింద్, బుచ్చిరెడ్డి, రాజేశం స్వామి, కరుణాకర్ స్వామి, సతీష్ స్వామి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలోని విద్యానగర్ అభయాంజనేయ సొసైటీ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని విద్యానగర్ శ్రీ అభయాంజనేయ సొసైటీ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా డీజే పాటలతో నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా పాత సంవత్సరానికి వీడుకోలు పలుకుతూ కొత్త సంవత్సరాన్ని స్వాగతించారు.

## కొదురుపాక చౌరస్తా వద్ద టాటా ఏసీ బోల్తా పలువురికి తీవ్రగాయాలు

**సూర్య బోయినపల్లి**



మండలంములోని కొదురుపాక చౌరస్తా వద్ద బుధవారం టాటా ఏసీ అదుపుతప్పి బోల్తా పడటంతో వలస కూలీలకు తీవ్ర గాయాలు. స్థానికుల వివరాల ప్రకారం గచ్చిరోల్ జిల్లా వెలుగురు గ్రామానికి చెందిన వలస కూలీలు బతుకు తెరువు కొరకు అలుగునూర్లో నివాసం ఉంటున్నారు. బుధవారం రోజు వేములవాడ దర్శనానికి వెళుతున్న క్రమంలో కోదురుపాక చౌరస్తా వద్ద టాటా ఏసీ అదుపుతప్పడంతో 18 మంది మహిళలు, 9 మంది పురుషులు ప్రయాణిస్తున్నట్లు అందులో సూర్యకాంత్ బాన్, సమంత బాన్, లక్ష్మీ మారుతి, కవిత సూర్య బాన్‌లకు తీవ్రంగా గాయపడ్డారని వారిని స్థానికులు క్షతగాత్రులను సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కలిసిన మాజీ సర్పంచ్


**సూర్య బోయినపల్లి**



మండలం తడగొండ గ్రామ మాజీ సర్పంచ్ చిందం రమేష్ బుధవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జోగినపల్లి రవీందర్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతోపాటు నాయకులు చిలువేరి వినేష్,ముదం కమలాకర్, శీలం గంగారెడ్డి తదితరులు ఉన్నారు.

## మెడికల్ పీజీ సీటు సాధించిన పూదరి శ్రీజ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన పూదరి శ్రీజ మెడికల్ పీజీ సీటు సాధించింది. బుధవారం వెలువడిన మెడికల్ పీజీ ఫలితాల్లో కాకతీయ మెడికల్ కళాశాలలో ఆర్థోపెడిక్ సీటును సాధిం చింది. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్ కూతురు పీజీ సీటు సాధించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

# ఇంటలిజెన్స్ గంగాధర్‌కు ఉత్తమ సేవా పతకం

**సూర్య జగిత్యాల**

పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవా పతకాలకు వివిధ శాఖలలో పని చేస్తున్న రాష్ట్ర పోలీసులకు (లా అండ్ ఆర్డర్, ఇంటలిజెన్స్, ఎస్బి, ఎస్ ఐ బి, ఐటీ సెల్, సీఐడి) అధికారులు, సిబ్బందిని హెూం శాఖ ఎంపిక చేసింది.కాగా ఇంటలిజెన్స్ కరీంనగర్ జోన్‌లోని జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గం తోపాటు జిల్లా కేంద్రం బాధ్యతలు నిర్వహిస్తున్న ఇంటలిజెన్స్ ఫీల్డ్ ఆఫీసర్ వావిలాల గంగాధర్ (హెచ్.సి 1652)ను ప్రభుత్వం అందజేసే ఉత్తమ సేవా పతకంతోపాటు రూ. 30,000 నగదు రివర్డ్‌కు ఎంపికయ్యారు. విధినిర్వహణలో హెడ్ కానిస్టేబుల్ వి.గంగాధర్ ఇంటెలిజెన్స్ పోలీస్ వృత్తి



రీత్యా ఎక్కువగా ప్రజాసం బంధాల్లో ఉండడం వృత్తిలో నిబద్దత, ఉత్తమ ప్రతిభ కన బర్చడం వల్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయనను ఈ పతకానికి ఎంపిక చేసినట్లు తెలిసింది. హెడ్ కానిస్టేబుల్ వి. గంగాధర్ గతంలో అనేక సేవా పతకాలు అందుకోగా విధినిర్వహణలో నైపుణ్యం అంకితభావంతో ఆయన చేసిన పనికి ఉన్నతాధికారుల మన్ననలను కూడా పొందారు. అయితే గంగాధర్ ఉత్తమ సేవా పతకానికి ఎంపిక కావడం పట్ల ఇంటెలిజెన్స్ కరీంనగర్ జోనల్ ఇన్స్పెక్టర్ బి. రాజేందర్, ఎస్సై వెంకట య్యలు అభినందించగా ఫీల్డ్ ఆఫీసర్లు ఎం. శ్రీనివాస్, రషీద్, నయీమ్, రాము, సాగర్, రైటర్ రియాజ్‌లు శుభాకాంక్షలు తెలియజేసారు.

## అయ్యప్ప దేవాలయంలో లక్ష పుష్పార్చన

**సూర్య-కోరుట్ల**



కోరుట పట్టణంలో అయ్యప్ప గుట్ట పై వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రధాన అర్చకులు పాలె పు రామ్ శర్మ వైదిక నిర్వహణలో ఉదయం మూలవిరాట్టుకు పంచామృ తాలతో అభిషేకాలు నిర్వహించి అనంతరం అయ్యప్ప స్వామికి లక్ష పుష్పార్చన, పుష్ప యాగాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## ఉత్తరవాడ ఆదర్శ రైతు సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య, రాయికల్**





రాయికల్ మండలంలోని మహితాపూర్ గ్రామానికి చెందిన ఉత్తరవాడ ఆదర్శ రైతు సంక్షేమ సంఘం(రి) నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బేతి సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కొల్ల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా డా.పాలడుగు లింగారెడ్డి, కోశాధికారిగా నాగిరెడ్డి రఘుపతి రెడ్డి, సహాయక కార్యదర్శిగా కొయ్యడి మైపాల్, కార్యవర్గ సభ్యులుగా కొల్ల నారాయణ, నేమిల్ల లింగారెడ్డి, నెమిల్ల గంగారెడ్డి,కొయ్యడి జల్పతిరెడ్డి, బేతి తిరుపతి రెడ్డి, నెమిల్ల స్వామిరెడ్డి, పడిగెల పెద్దరెడ్డి, బేతి లింగారెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, రెండవసారి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన జువ్వాడి

**సూర్య-కోరుట్ల**



కోరుట్ల పట్టణానికి చెందిన లక్కాకుల సద్గురు తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి స్వగృహానికి వెళ్లి లక్కాకుల సద్గురు వారి కుటుంబ సభ్యులను గురువారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం పట్టణానికి చెందిన న్యాయవాది సుతారి శ్రీనివాస్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి స్వగృవాహానికి వెళ్లి ఆయనను వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కౌన్సిలర్ ఎంబేరి నాగభూ షణం, అన్వర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆడెపు మధు, పుప్పాల నాగరాజు, రాఘవులు, పలువురు నాయకులు ఉన్నారు.

## నిరుపేదలకు అండగా అడ్లూరి అభిమానుల చేయూత

**సూర్య ఎండపల్లి**



సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరుపేదలకు చేయూత నిస్తూ అందరి మన్ననలు పొందుతుంది. అడ్లూరి అభిమాన సంఘం బుధవారం మండలంలోని రాజారాం పల్లి గ్రామంలో బుధవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అభిమానుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అమరగొండ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో శీతాకాలాన్ని పురస్కరించుకొని నిరుపేదలకు ఉచితంగా దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గ యువజన సంఘ అధికార ప్రతినిధి గాజుల విజయ్ గౌడ్ బొంగాని హరీష్, పరకాల మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ ప్రాంతంలో అదనపు లోడ్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు

**సూర్య, రాయికల్**



రానున్న వేసవి కాలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ప్రణాళికలో భాగంగా, రాయికల్ పట్టణంలో అదనపు లోడును తగ్గించడానికి, విద్యుత్ సరఫరాను మెరుగుపరచడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని రాయికల్ అసిస్టెంట్ ఇంజనీర్ (ఆపరేషన్) నవీన్ తుమ్మల అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ అంతరాయం లేకుండా రెండు 100 కే.వి.ఏ. డి.టి.ఆర్‌లు యేర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ చర్యలు రాయికల్ మున్సిపల్ టౌన్‌లో లోడ్ సమస్యలను నివారించడంలో ముఖ్య పాత్ర పోషిస్థుంది అన్నారు.అందరి భద్రత కోసం విద్యుత్ లైన్ల కింద పతంగులు ఎగరడం మానుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఇది విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా, ప్రమాదాలను నివారించడంలో సహాయపడుతుందన్నారు.ఈ సందర్భంగా విద్యుత్ శాఖ తరపున విద్యుత్ వినియోగదారులందరి సహకారాన్ని కోరుకుంటున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ సంతోష్, ఇతర శాఖా సిబ్బంది పాల్గొన్నారు.

## పెంచిన హమాలీ రేట్ల జి.ఓను విడుదల చేసి బకాయిలను చెల్లించాలని నిరసన

**సూర్య జగిత్యాల అర్బన్**




పెంచిన హమాలీ రేట్ల జి.ఓను విడుదల చేసి బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ జగిత్యాల సివిల్ సప్లై హమాలీ యూనియన్ అద్వర్యంలో బుధవారం సివిల్ సప్లై గోదాం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో హమాలీ రేట్లను పెంచుతామని ప్రకటించి పెంచలేదని, ప్రస్తుత ప్రభుత్వం కూడా హమాలీ రేట్ల విషయంలో ఎలాంటి హామీ ఇవ్వలేదని, వెంటనే తమ హమాలీల రేట్లను పెంచి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘ యూనియన్ అధ్యక్షుడు మల్లయ్య, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బ్లాక్ లెవెల్ క్రీడల ముగింపు


**సూర్య, హుజురాబాద్ రూరల్**




నెహ్రూ యువ కేంద్రం, యువశక్తి యూత్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లాక్ లెవెల్ క్రీడలు ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం డివైఓ ఏం. వెంకట రాంబాబు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు సొల్లు సారయ్య, జాయింట్ సెక్రెటరీ అంజయ్య, పిఈటి లు రాజ్ కుమార్, శివానంద రెడ్డి, తిరుపతి, రాజేష్, యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మునిగాల అశోక్ తదితరులు పాల్గొన్నారు. కాగా వివిధ క్రీడల్లో విజయం సాధించిన విజేతలకు బహుమతులు అందజేశారు.

## తేజస్ జూనియర్ కళాశాలలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**సూర్య కొత్తపల్లి**



కొత్తపెల్లిలోని తేజస్ జూనియర్ కళాశాల తేజస్ డిఫెన్స్ అకాడమీలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు తేజస్ విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్ సతీష్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా తేజస్ కళాశాల చైర్మన్ సిహెచ్ సతీష్ రావు విద్యార్థులతో కలిసి న్యూ ఇయర్ వేడుకల్లో పాల్గొని కేక్ ను కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు విద్యార్థులు నూతన సంవత్సర వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని ఆడి పాడారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గౌడ సంక్షేమ జిల్లా అధ్యక్షుడి జన్మదిన వేడుకలు


**సూర్య-మానకొండూర్**



మానకొండూర్ మండల కేంద్రంలో గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లగొండ తిరుపతి గౌడ్ 50వ పుట్టిన రోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కోసి తిరుపతి గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో మాజీ జడ్పీటీసీ తాల్లపెల్లి శేఖర్ గౌడ్, గౌడ సంఘం మండల అధ్యక్షులు ఎరుకల శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు గోపగాని నవీన్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బుర్ర వీరాస్వామి గౌడ్, గుర్రం కిరణ్ గౌడ్, పిండి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత

**సూర్య కొత్తపల్లి**



విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పాముల పర్తి వేణుగోపాల చారి ఆధ్వర్యంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వారికి శాలువాతో సన్మానం విశ్వకర్మ ఐక్య సంఘ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాములపర్తి వేణుగోపాల చారి, జిల్లా ఉపాధ్యక్షులు పాములపర్తి దయాసాగర్, గంగాధర మండల అధ్యక్షులు పాములపర్తి రవీంద్ర చారి, గంగాధర మండల ప్రధాన కార్యదర్శి పాలోజి బుచ్చయ్య చారి, మండల ఉపాధ్యక్షులు కుంబోజు శంకరయ్య చారి, వేములవాడ రామస్వామి, చల్లోజు సత్యనారాయణ, మనుపాల బ్రహ్మాచారి, మరియు కార్యవర్గ సభ్యులు ఆధ్వర్యంలోకి వినతి పత్రం అందజేశారు.



# ఆర్జీ -2 ఏరియాలో 81 శాతం బొగ్గు ఉత్పత్తి

## - జీ ఎం బండి వెంకటయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 ఏరియాలో 2024-25వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, ఓవర్ బర్డన్ వెలికితీత, రవాణా వివరాలను ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య బుధవారం స్థానిక మీడియా ప్రతినిధులతో సమావేశంలో వెల్లడించారు. డిసెంబర్ మాసానికి సంబంధించిన నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలలో 10.81లక్షల టన్నులకు గాను, 8,74,749 టన్నులతో 81 శాతం, ఓబీ వెలికితీతలో 62 లక్షల క్యుబిక్ మీటర్లకు గాను, 52,16,029 క్యూబిక్ మీటర్లతో 84 % ఓవర్ బర్డన్ వెలికి తీయడం జరిగిందని తెలిపారు. ఈ నెలలో ఓసీపీ-3 సి.హెచ్.పీ నుండి 7,16,030 టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందని ఆయన తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 66.49 లక్షల టన్నులకు గాను, 63,36,826 టన్నులతో, 95 శాతం బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం జరిగిందని, రాబోయే మూడు నెలల్లో వంద శాతం ఉత్పత్తి సాధించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జీఎం కోరారు. ఏరియాలో ఉద్యోగుల, పరిసర గ్రామాలకు చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను తెలిపారు. ఈ సమావేశంలో ఏరియా ఇంజనీర్ నరసింహారావు, ఎస్ఓటు జీఎం ఏం.రాముడు, వకీల్ పల్లి ప్రాజెక్టు అధికారి ఏ. నెహ్రూ, డీజీఎం (పర్సనల్) & అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డీజీఎం వర్క్ షాప్ ఎర్రన్న, డీజీఎం (ఐఈడీ) మురళీకృష్ణ, మెడికల్ సూపరింటెండెంట్ డా. మహిపాల్, డీజీఎం ఫైనాన్స్ వెంకట రామ చంద్ర, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఈ.ఈ సివిల్ వినయ్ సాగర్, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు,వెయ్యి గొంతుల సభ విజయవంతం చేయాలి

## - ఎమ్మార్పీఎస్ కళాకారుల సంఘం అధ్యక్షుడు రామంచ భరత్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పులుపు మేరకు, వెయ్యి గొంతులు, లక్ష డప్పులతో హైదరాబాదులో ఫిబ్రవరి 7న నిర్వహించే మహా కళా ప్రదర్శనకు ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి కళాకారులు కదలి రావాలని ఉమ్మడి జిల్లా ఎమ్మార్పీఎస్ కళాకారుల సంఘం అధ్యక్షుడు రామంచ భారత్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కళాకారుల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రామంచ భరత్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ జెండా పట్టుకుని మందకృష్ణ మాదిగ పోరాడుతున్నారని, వారు చేపట్టిన కవాతుకు మద్దతుగా మాదిగ కళాకారులు, కవులు సహకరించాలని ఆయన అన్నారు. దేశంలో అన్ని వర్గాల ప్రజలు వర్గీకరణకు మద్దతు తెలియాజేయాలన్నారు. ఎస్సీలలో ఉన్న 59 కులాల్లో కేవలం ఒక కులం మాత్రమే వ్యతిరేకంగా ఉందన్నారు. అన్ని ఉద్యమాల్లో, రాజకీయ పార్టీల గెలుపు ఓటములలో మాదిగ కళాకారుల పాత్ర ఉందని అన్నారు. ఎన్నో మంచి చెడులలో, ఎందరికో డప్పు కొట్టి పాట పాడామని, ఇప్పుడు మొట్టమొదటిసారిగా తమ హక్కుల సాధన కోసం డప్పులు కొట్టబోతున్నామన్నారు. జనవరి 7 నుంచి ఫిబ్రవరి 7 వరకు అన్ని జిల్లాల్లో రత యాత్ర నిర్వహించి నుంచి అదే రోజు హైదరాబాదులో లక్ష డప్పులు, వెయ్యి గొంతుల కవాతు నిర్వహిస్తున్నామన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, ఎమ్మెస్ పి తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజమ్ వెంకటస్వామి, కళాకారులు తూండ్ల రాజయ్య, బర్ల తిరుపతి, పాల రాజేశం, పాల శంకర్, దంతనపల్లి ధర్మయ్య, అంబాల సతీష్, పుల్లూరి సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతోనే ఆర్జీ-3 అడ్రియాలలో బొగ్గు ఉత్పత్తి

## - ఆర్జీ-3లో 44.10 లక్షల టన్నులు - అడ్రియాలలో 3.71 లక్షల టన్నుల ఉత్పత్తి

## - జీఎంలు నరేంద్ర, కొప్పుల

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి సంస్థలో అందరి సహకారంతోనే ఆర్జీ-3,అడ్రియాల ఏరియాలో బొగ్గు ఉత్పత్తి సాధిస్తున్నామని ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు,అడ్రియాల జీఎం కోప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. నూతన సంవత్సరం-2025 సందర్భంగా 2024-25 వ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ 1వ తేదీ నుంచి డిసెంబర్ 31వ తేదీ వరకు బొగ్గు ఉత్పత్తి వివరాలను బుధవారం సెంటినరీ కాలనీలోని సింగరేణి అతిథి గృహంలో వెల్లడించారు.

**- ఆర్జీ-3 లో 44.10 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి**
**జీ ఎం నరేంద్ర సుధాకర్ రావు**

ఆర్జీ-3 డివిజన్‌లో ఈ ఆర్థిక సంవత్సరానికి 62.50 లక్షల టన్నులకు ఇప్పటివరకు 44.10 లక్షల డబ్బు ఉత్పత్తి సాధించామని జీ.ఎం నరేంద్ర సుధాకర్ రావు తెలిపారు. ఓవర్ బర్డెన్(మట్టి) 285 లక్షల క్యూబిక్ మీటర్లు తీశాం. 57.55 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేశాం. ఈ ఆర్థిక సంవత్సరంలో మరో నాలుగు లక్షల టన్నుల బొగ్గు తీసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసాం. 88 ఎకరాల భూసేకరణ త్వరలో పూర్తి అవుతుంది. రాజాపూర్, ఇతర గ్రామాలు తొలగించడానికి, ఆర్ అండ్ బి రోడ్డు మరలింపుకు ప్రతిపాదనలు తయారు చేస్తున్నాం. సింగరేణి ప్రభావిత గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, సింగరేణి సి అండ్ ఎండి నునావత్ నాయక్, డైరెక్టర్లు జీ వెంకటేశ్వర్ రెడ్డి, డి.సత్య నారాయణరావుల సహకారంతో అభివృద్ధి పనులు చేశాం.

**- కొత్త ప్యానెల్ ద్వారా బొగ్గు ఉత్పత్తి పెరుగుతుంది**
**జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు**

అడ్రియాల గనిలో మరో కొత్త ప్యానెల్ మే నెలలో ప్రారంభమవుతుందని జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు తెలిపారు. గనిలో 5.20 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యాలకు, 3.71 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాం. 3.33లక్షల టన్నుల బొగ్గు రవాణా చేశాం. దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ గనిలో లాంగ్ వాల్, రోడ్డు హెడ్డర్, కంటిన్యూస్ మైనర్ వంటి టెక్నాలజీ ప్రవేశపెడుతున్నామని తెలిపారు. నూతనంగా సుమారు రూ.100 కోట్లతో ఒక షాఫ్ట్ నిర్మాణం జరగబోతుంది. దీనికి త్వరలో టెండర్లు పిలుస్తాం. 3 సీమ్ డెవలప్మెంట్‌కు టెండర్లు పూర్తి అయ్యాయి. 35 కిలోమీటర్లు 7 సంవత్సరాలలో రోడ్ హెడర్స్ ద్వారా డెవలప్మెంట్ చేయాలి. ఈ పనిలో సుమారు 2000 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ గనికి బంగారు భవిష్యత్తు ఉంది. ఈ సమావేశంలో ఆర్జీ-3 ఎస్.ఓ.టూ.జీఎం గుంజపడుగు రఘుప తి,ఏరియా ఇంజనీర్ లు వై.వి.శేఖర్ బాబు, యాదయ్య, ఐఈడీ డీజీఎం కాలేపు చంద్రశేఖర్, సీఎంఓఏ అధ్యక్షుడు చిట్టా. వెంకట రమణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం.రామ్మోహన్, అధికార ప్రతినిధి, పర్సనల్ డీజీఎం బి.సుదర్శనం, డీవైపీ ఎం లు పి.రాజేశం, వడ్లకొండ సునీల్ ప్రసాద్, కో-ఆర్డినేటర్ రామిశెట్టి లక్ష్మణ్, కారుపకాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**సూర్య ఓదెల**

ఓదెల మండలం కొలనూర్‌లోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో క్లర్క్‌గా పనిచేస్తున్న తీగల రవి కిరణ్ అనే యువకుడు ప్రమాదవశాత్తు బైక్ పైనుండి కిందపడి తీవ్ర గాయాలతో ప్రాణాలు కోల్పోయాడు. రవి కిరణ్ రోజు మాదిరిగా మంగళవారం రోజు బ్యాంకు వచ్చి డ్యూటీ అనంతరం రాత్రి తన ద్విచక్ర వాహనంపై ఇంటికి బయలుదేరి వెళుతుండగా, ఓదెల గ్రామ శివారులోని పద్మశాలి సంఘం గోదాం దగ్గరకు వచ్చేసరికి రోడ్డుపై తను నడుపుతున్న వాహనం అదుపుతప్పి కింద పడిపోయాడు, శరీరానికి బలమైన గాయాలతో స్పృహ తప్పి పడిపోగా అది గమనించిన దగ్గర బంధు రవికిరణ్ ను వెంటనే కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన డాక్టర్లు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య మౌనిక ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నట్లు తెలిపారు. భార్య తీగల మౌనిక ఫిర్యాదు మేరకు పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# సీఎం కప్‌లో ఆనందికి సిల్వర్ మెడల్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలలో అండర్-16 లో 600 మీటర్ల విభాగంలో సిల్వర్ మెడల్‌ను నల్లవెల్లి ఆనంది దక్కించుకుంది. హనుమకొండలోని జేఎన్ఎం స్టేడియంలో బుధవారం జరిగిన సీఎం కప్‌లో సిల్వర్ మెడల్ సాధించింది. పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ రెండవ కుమార్తె నల్లవెల్లి ఆనంది ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్‌లో పదవ తరగతి చదువుతుంది. ఈ సందర్భంగా కోచ్ రమేష్, రవీందర్ కమాన్‌పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి అభినందించారు.

# ప్రజా ప్రతినిధులను సన్మానించిన కొండిల్ల ప్రశాంత్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**




ఆంగ్ల నూతన సంవత్సరంలో ప్రజలందరికీ అంతా మంచే జరగాలని, విజయాలు దరి చేరాలని, ఆయురారోగ్యాలతో గడపాలని కోరుతూ పాండవుల గుట్ట సమీపానగల జగత్ మునీశ్వర స్వామి ఆలయంలో నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక పూజలు అనంతరం కాల్వ శ్రీరాంపూర్ మండల ప్రజా ప్రతినిధులను పెద్దంపేట్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొండిల్ల ప్రశాంత్ శాలువాలతో సన్మానించారు. ప్రశాంత్ సన్మానించిన వారిలో కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, శ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాజన వేన సదయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు బొడ్డుపల్లి సాయి తదితరులు ఉన్నారు.

# ఒకే పేజీలో 2025 క్యాలెండర్

## - అభినందనలు అందుకుంటున్న బడిపంతులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం తారు పెల్లి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో పంతులుగా పని చేస్తున్న సత్య ప్రకాశ్ రావు 2019 నుండి ఒకే పేజీలో సంవత్సర క్యాలెండర్లను రూపకల్పన చేసి పలువురి మన్ననలు అందుకుంటున్నారు. శ్రీరాంపూర్ మండలంలోని తారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కూరపాటి సత్య ప్రకాష్ రావు ఒకే పేజీలో 2025 సంవత్సర క్యాలెండర్ ను రూపొందించి, విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించి అందరిచే మన్ననలను అందుకుంటున్నారు. 2019 నుండి ఒకే పేజీలో 12 నెలలకు సంబంధించిన తేదీలను, వారాలను పొందుపరచడమే కాకుండా పైభాగాన ప్రజలను చైతన్యపరిచే పలు సామాజిక అంశాలతో కూడిన నినాదాలు రాశారు. ఇట్టి కాలమానాన్ని తెలుగు, ఆంగ్ల భాషలలో రూపొందించారు. అంతేకాకుండా చెట్ల పెంపకంలోను, సమాజ సేవలోను పనిచేస్తూ 26 సార్లు రక్త దానం చేసి ఉన్నతాధికారులచే ప్రశంసలు పొందిన సత్య ప్రకాష్ రావును విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్, ప్రధాన ఉపాధ్యాయులు శ్యామ్ సుందర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం అభినందిస్తున్నారు.



# నిజామాబాద్ అర్బన్ అభివృద్ధికి TUFIDC ద్వారా 60 కోట్లు మంజూరు

## - రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు

## - గతంలో కవిత ఎంపీ గా నిజామాబాద్ కు చేసిన ఒక్క అభివృద్ధి పని లేదు


## - నూడ చైర్మన్ కేశ వేణు

**సూర్య ఇందూర్ :**

ఈ రోజు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నగర కాంగ్రెస్ అధ్యక్షులు, నూడ చైర్మన్ కేశ వేణు గారు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేశవ వేణు గారు నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ నూతన సంవత్సర కానుకగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం అభివృద్ధికి అన్ని డివిజన్లో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణాల కొరకు 60 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని, ఈ సందర్భంగా నిజామాబాద్ ప్రజల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా అమృత్ స్కీం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కొరకు 400 కోట్లు మంజూరు చేయడం జరిగిందని ఆ పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోని ప్రజలకు ఇచ్చిన హామీలలో దాదాపు 80% హామీలను పూర్తి చేయడం జరిగిందని, కానీ గతంలో టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఆయన అన్నారు.



అధికారం కోల్పోయిన తర్వాత నిజామాబాద్ కు చుట్టపు చూపుగా వచ్చిన కవిత రాష్ట్రంలో నిజామాబాద్ అర్బన్ లో అభివృద్ధి జరగడం లేదని మాట్లాడుతున్నారని, గతంలో కవిత ఎంపీగా ఉన్నప్పుడు నిజామాబాద్ లో ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేయలేదని, కేవలం ముఖ్యమంత్రి కూతురుగా హోదను మాత్రమే అనుభవించిందని ప్రజల గురించి ఏ రోజు ఆలోచించలేదని ఆయన అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నిజాంసాగర్ ఫ్యాక్టరీ మూత పడిందని ఆ సమయంలో ఎంపీగా ఉన్న కవిత ఏ రోజు మాట్లాడలేదని అన్నారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి షుగర్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తుందని ఆయన తెలిపారు. అదే విధంగా బిజెపి ఎంపీ అరవింద్ తనకు మోడీతో దగ్గర సంబంధం ఉంది అని చెప్తున్నాడని, నిజామాబాద్ పార్లమెంటు లో ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా తీసుకురాలేదని, కేవలం ప్రగల్భాలు పలకడానికి అరవింద్ సరిపోతునా ్నడని, ఇకనైనా ప్రజలకు సేవ చేయాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షల వరకు పెంపు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించామని, దాదాపు 90 రైతులకు 2 లక్షలోపు రుణమాఫీ చేశామని అన్నారు. మరొక్క సారి కవిత కాంగ్రెస్ ప్రభుత్వం పై అబద్ధపు మాటలు పట్లడితే మహిళా కాంగ్రెస్ నాయకులు తరిమి కొడతారని కేశ వేణు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జావేద్ అక్రమ్, కార్పొరేటర్ కుద్దస్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్, కార్పొరేటర్ రోహిత్, బీసీ సెల్ నగర అధ్యక్షులు నాగరాజు, ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు వినయ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశ మహేష్, లవంగ ప్రమోద ్, మహిళా కాంగ్రెస్ నాయకులు పద్మ, అపర్ణ, శుభం, అయ్యూబ్, ఆకుల మహేం దర్, సాయి కుమార్, హరూల్ ఖాన్, కుద్దస్, వాలి మరియు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా బీఆర్ఎస్ నాయకులు

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ జిల్లా అధ్యక్షులు యంకె ముజీబోద్దీన్ గార్లకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ మరియు BRS పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు యంకె ముజీబోద్దీన్ ను బుధవారం రోజున హైదరాబాద్ లోని వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూలబోకే, స్వీట్స్ ఇచ్చి 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వారిలో BRS పార్టీ పట్టణ అధ్యక్షుడు జూకంటి ప్రభాకర్ రెడ్డి, BRS పార్టీ కామారెడ్డి నియోజకవర్గ అధికార ప్రతినిధి గైని శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ హఫీజ్ బెగ్, కౌన్సిలర్లు గెరిగంటి లక్ష్మినారాయణ, మాసుల లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.



## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**సూర్య- బిక్కనూర్**

తమ తోటి స్నేహితుడు అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకోవడంతో తోటి స్నేహితులు తమ వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రాజంపేట మండలంలోని ఆరేపల్లికు చెందిన నర్సింలు 2007 సంవత్సరంలో బిక్కనూర్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివాడు. ఇటీవల అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని తెలుసుకున్న పూర్వ విద్యార్థులు బుధవారం 18 వేల 500 రూపాయల నగదును నర్సింలు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తుడుం జీవన్ తదితరులు పాల్గొన్నారు

## పోలీసుల విస్తృత తనిఖీలు

### - పలువురికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు..... ట్రాఫిక్ ఎస్ఐ మహేష్

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి పట్టణంలోని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రధాన కూడళ్ళలో పలు వురికి బ్రీత్ అనలైజర్ టెస్టులు నిర్వహించారు. పట్టణంలోని ద్విచక్ర వాహనాదారులను ఆపితాగి వాహనాలు నడపొరాధాని అవగాహన చేస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక రామారెడ్డి చౌరస్తా లో తనిఖిలలో బాగాంగా తనిఖీలు నిర్వహించి నమోదు చేస్తున్నట్లుట్రాఫిక్ ఎస్ఐ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా వాహనాలు నడిపితే చట్టరీత్యచర్యలు తీసుకుంటామనిఅయన హెచ్చరించారు. మనపై మన కుటుంబ సభ్యులు ఆధారపడి ఉంటారని ఆలోచించి మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఈ సందర్భంగా పలువురికి అవగాహన చేశారు . ఈ తనిఖీలలో ఎస్ఐ మహేష్ తో పాటు ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా.

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలం లోని తిమ్మారెడ్డి గ్రామంలో గత ప్రభుత్వం లో ఆగిపోయిన పేదవాడి సొంత ఇంటి కల 5 లక్షల రూపాయల డబుల్ బెడ్ రూమ్ చెక్కులను ఎమ్మెల్యే మదన్మోహన్ ప్రత్యేక చొరవతో లబ్ధిదారులకు ,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా చేతుల మీద గా బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగంగోపి కృష్ణ, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి , మాజీ జెడ్పిటిసి,లు, మాజీ ఎంపీటీసీ లు,తదితరులు పాల్గొన్నారు.





## నిరుపేద విద్యార్థికి ఉన్నత చదువులు కోసం 5 వేల రూపాయల ఆర్థిక సహాయం

### - మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ.

**సూర్యఎల్లారెడ్డి:**



ఎల్లారెడ్డి మండలం లోని తిమ్మారెడ్డి గ్రామానికి చెందిన నిరు పేద విద్యార్థి వెంకీ ప్రతిభతో బీఎస్సీ నర్సింగ్ లో సిటు సంపాదించిన. విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనా రాయణ బుధవారం విద్యార్థినీకి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే మదన్ మోహన్ గారికి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ కు ధన్యవాదాలు తెలియచేశారు .అనంతరం మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థినీకి బిఎస్సి నర్సింగ్ లో సిటు రావటం చాలా సంతోషకరమని , విద్యార్థులు అందరూ కష్టపడి ఉన్నతస్థాయి ఎదగాలని తల్లి తండ్రులకు మంచి పేరు తేవాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి, మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబ, మాజీ జడ్పీటీసీ సామెల్,మాజీ సొసైటీ చైర్మన్ బొండ్ల సాయిలు, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,మాజి ఎంపిటిసి షేకావత్ అలీ, డైరెక్టర్ గంగా రెడ్డి,డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి,డైరెక్టర్ నాగం గోపికృష్ణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు కిష్టయ్య,చిలుక నర్సింహులు, గ్రామస్తులు పాల్గొన్నారు..

## మృతునీ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించిన బిజెపి రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి అనుచర వర్గం

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలకేంద్రం లోని బిజెపి .ఎస్సీ మోర్చా అధ్యక్షులు అల్లం పందరి పిన తండ్రి , టేకు సంగయ్య మంగళవారం తెల్లవారు జామున మృతి చెందిన విషయం తెలుసుకున్న బిజేపి రాష్ట్ర నాయకులు ప్రాముఖ శాస్త్రవేత్త డా! పైడి ఎల్లారెడ్డి తను విదేశీ పర్యటనలో ఉన్నందున తన ముఖ్యమిత్రులైన విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఆకుల కిష్టయ్యతో టేకు సంగయ్య కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అదచేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఎల్లారెడ్డి అసంబ్లీ ఎస్టీ మోర్చా కన్వీనర్ రమావత్ గణేష్ నాయక్, మాజీ సర్పంచ్ గొరిగంటి సంగమణి రాములు ,మాజీ వార్డుమెంబర్ రజిత- సాయిబాబ,తదితరులు పాల్గొన్నారు.

## కమ్మర్ పల్లి మండలం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య కమ్మర్ పల్లి**



కమ్మర్ పల్లి మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు స్థానిక పద్మశాలి విజయ కళ్యాణ మండపంలో నిర్వహించిన ప్రింట్ మీడియా విలేకరుల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నికోవడం జరిగింది. మండల ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా పోల్కం పురుషోత్తం ఉపాధ్యక్షులుగా మేకల శ్రీకాంత్(సూర్య), కార్యదర్శిగా సాజిత్ సహాయ కార్యదర్శిగా పసుపుల లింగమూర్తి కోశాధికారిగా మాసం రాకేష్ గౌడ్ గౌరవ సలహాదారులుగా యెనుగందుల శశిధర్, బొడ్డు శంకర్,మహమ్మద్ హాఫీజ్, సమాచార ప్రతినిధిగా అమీర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులను తోటి మిత్రులు శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన పోల్కం పురుషోత్తం మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు సహకరించిన సహచర మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. సమస్యల పరిష్కారంలో తన వంతుగా కృషి చేస్తానని తెలపడం జరిగింది.

# పురపాలికలకు ప్రత్యేక అధికారులు....?

## – మున్సిపల్ పాలకవర్గాలకు ఇదే చివరి నెల

## – బల్దియాల్లో పాతుకుపోయిన ప్రధాన సమస్యలు

సూర్య, జగిత్యాల

**మున్సిపల్ పాలకవర్గాల పదవీకాలం ఈనెల 26 తో ముగియనుండగా పుర ఎన్నికలపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో మున్సిపాలిటీలో ప్రత్యేక అధికారుల పాలన తప్పేలా లేదు. ఈ నేపథ్యంలో మున్సిపాలిటిల్లో ప్రధాన సమస్యలు పరిష్కరించే అవకాశం ప్రస్తుత పాలకవర్గాలకు లేనట్టే అన్న చర్చ జోరుగా కొనసాగుతుంది. జగిత్యాల జిల్లాలో జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి, ధర్మపురి, రాయికల్ మున్సిపా లిటీలు ఉన్నాయి. దాదాపు అన్ని మున్సిపాలిటిల్లో ప్రధాన సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని విమర్శలు వినిపిస్తు న్నాయి.**

వివాదాలకు నిలయంగా జగిత్యాల జిల్లా కేంద్రమైన జగిత్యాల మున్సిపా లిటీ రాష్ట్రస్థాయిలో వివాదా లకు నిలయంగా మారింది. 2023 జనవరిలో అప్పటి మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో ఉన్న విభేదాలతో తన పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయడం రాష్ట్రస్థాయిలో చర్చానియాంశంగా మారింది.



పట్టణంలో యావర్ రోడ్డు విస్తరణ సమస్యల ఈ పాలకవర్గం కూడా పరిష్కరించలేక పోయింది. మున్సిపల్ లో అవినీతి రాజ్యమేలుతుందన్న విమర్శలు వెల్లువెత్తాయి. రెండుసార్లు ఏసీబీ దాడులు, అక్రమ ముటేషన్ల కేసులో మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ ఆఫీసర్ జైలుకు వెళ్లడం గమనార్హం. టవర్ సమీపంలో లోతట్టు ప్రాంతాలు వర్షాలకు ఇప్పటికీ జలమయమవుతున్నాయి. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. అంతేకాకుండా ఒప్పంద ప్రాతిపదికన చేపట్టిన నియామకాల్లో అక్రమాలు, పారిశుద్ధ విభాగంలో డీజిల్ దుర్వినియోగం వంటి సమస్యలు మిగిలి ఉన్నాయి.



### శివారు కాలనీలను చిన్నచూపు చూసిన కోరుట్ల మున్సిపాలిటీ

కోరుట్ల మున్సిపాలిటీలో శివారు కాలనీలను చిన్నచూపు చూసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణంలోని మద్దెల చెరువు వర్షాలకు నిండిపోయి 10, 11 వార్డుల ఇల్లు నీట మునిగి పోయిన సందర్భాలున్నాయి. తాళ్లచెరువు వర్షాలకు నిండిపోయి ఆ పరిసర వాగు ప్రాంతాల ప్రజలను ఇల్లు ఖాళీ చేయించే పరిస్థితి నెలకొంది. పట్టణంలో పలు కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిన ప్రస్తుత పాలకవర్గం ఈ సమస్యలను పరిష్కరించలేక పోయింది.

### అక్రమ కట్టడాలకు నిలయంగా మెట్పల్లి

మెట్పల్లి మున్సిపాలిటీ అక్రమ కట్టడాలకు నిలయంగా మారింది. జిల్లా సరిహద్దు మున్సిపాలిటీ కావడంతో పట్టణంలో రోజురోజుకు నూతన కట్టడాలు నిర్మించడం జరుగుతున్నది. వీటిలో అధిక శాతం అక్రమ కట్టడాలని విమర్శలు ఉన్నాయి. అంతేకాకుండా అక్రమ లేఔట్లు సైతం పట్టణ శివారులలో జోరుగా కొనసాగుతుంటాయని వీటిని అరికట్టడంలో ప్రస్తుత పాలకవర్గం విఫలమైనట్టు ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు పాలకవర్గంలో కొందరు కౌన్సిలర్లు అక్రమ కట్టడాలకు అండగా నిలుస్తారని పలువురు ఆరోపిస్తున్నారు.

### అసంపూర్తి పనులకు పెట్టింది పేరు రాయికల్ మున్సిపాలిటీ

రాయికల్ మున్సిపాలిటీ అసంపూర్తి పనులకు పెట్టింది పేరుగా నిలిచిందని విమర్శలు వెలువెత్తుతున్నాయి. రూ. 20 లక్షలతో పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు టెండర్లు పిలువగా ఇప్పటికీ పనులు ప్రారంభించలేదు. పట్టణంలో మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం మధ్యలో నిలిపివేశారు. దీంతో ఈ ప్రాంతం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారింది.

### డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక కంపు కొడుతున్న ధర్మపురి

ధర్మపురి పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక పలు కాలనీలు దుర్గంధ భరితం అవుతున్నాయి.రాష్ట్రంలోనే పేరుగాంచిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి కొలువై ఉన్న ధర్మపురిలో డ్రైనేజీ నీరు పవిత్ర గోదావరిలో వదులుతారని భక్తులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుత పాలకవర్గం డ్రైనేజీ వ్యవస్థ క్రమబద్ధీకరించడంలో విఫలమైనట్లు ప్రచారం జరుగుతుంది. జిల్లాలోని అన్ని మునిసిపాలిటీల్లో పాలకవర్గాలు పరిష్కరించ లేని సమస్యలు ఈ పాలకవర్గం హయాంలోనూ మిగిలిపోనున్నాయి. ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించినట్లయితే వారి పాలనలో అయినా జిల్లాలోని ఆయా మున్సిపాలిటీల్లో పాతుకుపోయిన సమస్యలు పరిష్కారం కావాలని జిల్లా ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# షటిల్, వాలీబాల్ కోర్టు ప్రారంభం

సూర్య, వీణవంక

శ్రీ హరి క్షేత్రం పోషక సమితి ఆధ్వర్యంలో నూతనంగా ఆఫీస్, వాలీబాల్ అండ్ షటిల్ కోర్టును ప్రారంభించడం జరిగింది. వీణవంక మండలం నర్సింగాపూర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో షటిల్, వాలీబాల్ కోర్టును కూడా ట్రస్ట్ కార్యనిర్వహకులచే ప్రారంభించడం జరిగింది. ట్రస్ట్ కార్యనిర్వహకులు మాట్లాడుతూ ఈ ట్రస్ట్ ఉద్దేశం గ్రామానికి సంబంధించిన విద్యా, వైద్యము, వ్యవసాయం, గ్రామాభివృద్ధికి మా వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని, ఇంకా గ్రామంలో ఎవరైనా మాతో పాటు సహాయం చేయాలనుకుంటే మాతో పాటు చేయవలసిందిగా కోరారు. బుధవారం ఈ ట్రస్ట్ గ్రామంలో యువత చెడు వ్యసనాలకు బానిస



కాకుండా అలాగే గ్రామంలోని ప్రతి ఒక్క నిరుపేద కుటుంబాలకు తమ వంతు సహకారాలు అందజేయాలని ఉద్దేశంతో ఈ ట్రస్ట్ ను స్థాపించడం జరిగిందని అన్నారు. ఈ ట్రస్ట్ ఆఫీసుకు ట్రస్ట్ సభ్యులు గంట సమ్మిరెడ్డి కంప్యూటర్ ఇచ్చారు. చింతల కోమల్ రెడ్డి, మడుగురి తిరుపతి రెడ్డి లు ప్రింటర్, లామినేషన్ మిషన్, సింగిరెడ్డి వేణు రెడ్డి, సింగిరెడ్డి రవీందర్ రెడ్డి కంప్యూటర్ టేబుల్, చైర్ అందజేయడం జరిగిందని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంట సమ్మిరెడ్డి, ఎస్ఐ గూటం శివప్రసాద్, ఎస్ఐ బొంకురి ఓంకార్ యాదవ్, డాక్టర్ కట్కూరి దేవేందర్ రెడ్డి, పత్తి దేవేందర్ రెడ్డి, గూటం సమ్మిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ చింతల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ వంగల కోమల్ రెడ్డి, కొమ్మిడి వెంకట్ రెడ్డి, కర్ర సమ్మిరెడ్డి, మాజీ సర్పంచ్ దాసరపు శ్రీనివాస్, చింతల నరసింహారెడ్డి, కట్కూరు అనంతరెడ్డి, సింగిరెడ్డి సంజీవరెడ్డి, చింతల చంద్రారెడ్డి, బొంకూరి రాజయ్య, సింగిరెడ్డి అనిత, డాక్టర్ కొక్కుల సమ్మయ్య, సబ్బని శ్యామ్, తోడేటి శ్రీనివాస్, దాసరపు గురవయ్య, తణుకు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి డిక్లరేషన్ పై కాంగ్రెస్ మౌనం ఎందుకు...!?

సూర్య, హుజురాబాద్



ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ బీసీల రిజర్వేషన్ పై ఇచ్చిన వాగ్దానం అమలు చేయాలని, కామారెడ్డి డిక్లరేషన్ పై కాంగ్రెస్ పార్టీ మౌనం ఎందుకు వహిస్తుందని పలువురు బీసీ నాయకులు ప్రశ్నించారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలో బీసీ నాయకులు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు సాధనకై బీసీ మహాసభ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో జనవరి మూడో తేదీన జరగనున్న ఈ సభకు పార్టీలకతీతంగా బీసీలు కదలి రావాలని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ వెళ్ళినట్లయితే బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. సమగ్ర కులగణన సర్వే ప్రకారం బీసీ లు 60 శాతం ఉన్నందున స్థానిక సంస్థల్లో బీసీలకు అన్యాయ%శీ% జరుగుతున్నదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీని అమలుపరచాలనే లక్ష్యంతో బీసీ మహాసభ నిర్వహించడం జరుగుతుందని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలుపరచలేని పక్షంలో బీసీ మహాసభ ద్వారా జాగృతమై కాంగ్రెస్ పార్టీ పై బీసీలందరం ఏకమై బీసీ ల యుద్ధం ప్రకటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం ఉమ్మడి జిల్లా నాయకులు నిమ్మటూరి సాయికృష్ణ, నాయకులు తులసి లక్ష్మణమూర్తి, చిలుకమారి శ్రీనివాస్, గడ్డం రమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## పిఏసిఎస్ క్యాలెండరు ఆవిష్కరించిన చైర్మన్

సూర్య, చొప్పదండి

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చొప్పదండిలో 2025 క్యాలెండర్ ను సంఘ అధ్యక్షులు వెలిమ మల్లారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 సంవత్సరంలో రైతులకు వర్షాలు సరిగా కురిసి పంటలు పండి లాభాలు గడించాలని ఆకాంక్షించారు. అలాగే నాలుగో విడత రుణమాఫీలో భాగంగా సంఘ రైతులకు 74 మందికి 59,92,005 రూపాయలు రుణమాఫీ ప్రభుత్వం ద్వారా సంఘానికి వచ్చాయని తెలిపారు. దీనికి సంబంధించిన లిస్టు సంఘ కార్యాలయం చొప్పదండిలో అందుబాటులో ఉందని రైతులు సంఘంలో సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. అలాగే మాఫీ అయిన రైతులు కొత్తగా పంట రుణాలు సంఘం నుండి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ముద్దా మహేష్ గౌడ్, డైరెక్టర్లు గుర్రం ఆనంద రెడ్డి,నాంపల్లి మల్లయ్య, లంబు రాజిరెడ్డి,సత్తు నర్సయ్య,కోస్న తిరుపతి రెడ్డి,బండారి కొమురయ్య,మంగలారపు మల్లారెడ్డి, దుర్గం పద్మ, సొసైటీ కార్యదర్శి కళ్లెం తిరుపతి రెడ్డి లు పాల్గొన్నారు.

### నూతన సంవత్సర వేళ

## అయ్యప్ప స్వామి దివ్య పడిపూజ

సూర్య, జమ్మికుంట



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జమ్మికుంట శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో మంగళవారం రాత్రి శ్రీ అయ్యప్ప స్వామి దివ్య పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు ఎనిమిల్ల రాజేంద్రప్రసాద్ 18 వ శబరి యాత్ర సందర్భంగా వెంకటేష్ శర్మ ఆధ్వర్యంలో సిరిమల్లెజేందర్ పర్యవేక్షణలో జరిగిన మహా పడిపూజ కన్నుల పండుగ జరిగింది వందలాదిమంది అయ్యప్ప మాలదారులు భక్తులు పాల్గొనగా నాలుగు గంటల పాటు అయ్యప్ప నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగి పోయింది ఆలయ అర్చకులు గొడవర్తి శ్రీనివాస్ శర్మ ప్రేమ్ నారాయన్ మిశ్రా మంత్రోచ్ఛారణల నడుమ పడిపూజను శాస్త్రోక్తంగా నిర్వహించారు కొత్త సంవత్సరంలో అడుగుడుతున్న వేళ అయ్యప్ప స్వామి కి నవవిధాభిషేకాలు దివ్యపడిపూజను తిలకించిన వారంతా భక్తి పారవశ్యంతో పులకించిపోయారు పడిపూజలో కమిటీ సభ్యులు జగదీశ్వర్ మామిడాల మనోహర్ వెంకటరెడ్డి ప్రతాపరెడ్డి అనుమాస రాజేందర్ వీర్రాజు శ్రీధర్ మురళీ దామోదర్ గురు స్వాములు మధు గురుస్వామి సురేష్ గురు స్వామి సదానందం గురుస్వామి వీరేశం గురుస్వామి మల్లయ్య గురుస్వామి తోపాటు రాజేంద్ర ప్రసాద్ కుటుంబ సభ్యులు మహిళలు భక్తులు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆహ్లాద వాతావరణం కోసం అర్బన్ పార్క్

## - ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

సూర్య జిగిత్యాల

జగిత్యాల పట్టణ పరిసర ప్రాంతాలలో ప్రజలకు ప్రశాంతమైన పచ్చదనంతో కూడిన ఆహ్లాదకర వాతావరణం కోసం నగర్ వన్ కార్యక్రమంలో భాగంగా అర్బన్ పార్కును అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల అర్బన్ మండలం అంబారీపెట్ గ్రామ ఫారెస్ట్ లో నగర్ వన్ యోజన కార్యక్రమం లో భాగంగా 2కోట్ల రూపాయలతో చేపట్టిన అర్బన్ ఫారెస్ట్ పార్క్ అభివృద్ధి పనులను బుధవారం పరిశీలించారు. జగిత్యాల పట్టణానికి రెండు కిలోమీటర్ల దూరంలో 400 ఎకరాలలో విస్తరించి ఉన్న అంబర్ పెట్ పరిసర ఫారెస్ట్ ప్రాంతం జగిత్యాల ప్రజలకు కనువిందు చేయనుంది.అర్బన్ పార్కులో వాచ్ టవర్, సోలార్ బోర్ పంపులు పగోడా వివిధ జంతువుల



చిత్రాలు తదితర వసతులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. జగిత్యాల పట్టణ ప్రజలు కాంక్రీట్ జంగిల్ నుండి ఆహ్లాదకరమైన వాతావరణం అందించడానికి కృషి చేస్తున్నామని అన్నారు. నేటి సమాజంలో పిల్లలకు అడవులపై అవగాహన అవసరం ఉందనీ అన్నారు .ఏకోటు రీజం,మున్సిపల్,సీడీపీ,కలెక్టర్ తదితర నిధులతో అర్బన్ పార్క్ అభివృద్ధి కి కృషి చేస్తా అన్నారు. జగిత్యాల చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాల ప్రజలకు చాలా ఉపయోగం గా ఉంటుంది అన్నారు.జనవరి 20 వరకు ప్రారంభం చేయటానికి సన్నాహాలు చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎఫ్ వో రవి ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్, మోర హనుమండ్లు,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, అచ్యుత రావు,కౌన్సిలర్ లు బద్దం లత జగన్,కోలగాని ప్రేమలత సత్యం,కూతురు రాజేష్,తోట మల్లికార్జున్,కోరే గంగమల్లు,అల్లే గంగాసాగర్, కో ఆప్షన్ సభ్యులు, ఎఫ్ ఆర్ వో పద్మ రావు, డి ఆర్ వో శ్రీనివాస్,నాయకులు దాసరి ప్రవీణ్,రామ్మోహన్ రావు, కత్రోజ్ గిరి,మహేష్,కూతురు శేఖర్,చి మనోహర్,జంగిలి శశి,భూమయ్య,శ్రీనివాస్ రావు,లవంగ శ్రీనివాస్,మల్లేష్,అంజి రెడ్డి,భాస్కర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# మాట తప్పం.. మడమ తిప్పం...

- రామగుండాన్ని చీకటిమయం చేసింది మీరు కాదా
- సింగరేణి స్థలాలను ప్రైవేటు వ్యక్తులు అనుభవిస్తుంటే కళ్ళుండి చూడలేకపోయారు
- పవర్ ప్లాంట్ లు రాకుండా అడ్డుకుంది గత బీఆర్ఎస్ ప్రభుత్వం
- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



సూర్య-గోదావరిఖని:

మాట ఇస్తే మడమ తిప్పే ప్రసక్తే లేదని... ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి మాటను, వాగ్దానాలను, హామీలను రాబోయే రోజుల్లో కచ్చితంగా నిలబెట్టుకుంటానని రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీకి చెందిన కొంత మంది నాయకులు తమపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, ఎవరు ఎన్ని ఆరోపణలు చేసినా భయపడేది లేదని తనకు ప్రజల సంక్షేమమే ముఖ్యమని తేల్చి చెప్పారు. రైతులకు సంబం ధించి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పూర్తిస్థా యిలో రైతు రుణమాఫీ విషయంలో కట్టుబడి ఉందని, కొన్ని పొరపాట్లు జరిగినప్పటికీ వాటిని సరిదిద్దుకునే చర్యలు చేపడుతున్నట్లు వివరిం చారు. రామగుండం నియోజకవర్గం లోని రైతు లకు శుభవార్తను ప్రకటిస్తున్నానని, రాబోయే రెండేళ్లలో పాలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తయి మూడు పంటలకు నీళ్లు అందే కార్యక్ర మానికి రూ.350 కోట్లతో శ్రీకరం చుట్టినట్లు వివరించారు. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు కు సంబంధించి సుందిళ్ల రిజర్వాయర్ వద్ద రిటర్నింగ్ వాల్ ఏర్పాటు అనేది బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కనీస ప్రతిపాదన కూడా చేయలేదని, మంచిర్యాల జిల్లా వైపు రిటర్నింగ్ వాల్ ఏర్పాటు చేస్తే కచ్చితంగా రామగుండంలో కూడా ఎల్లంపల్లి వద్ద ఆ వాల్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బండల వాగు ప్రాజెక్టుకు సంబంధించి ఈ నెలలో అధికారిక ప్రారంభోత్సవం చేసుకోవడం జరుగుతుందని, పనులు వారం పది రోజుల్లో పూర్తవుతాయని చెప్పారు. ఈఎస్ఐ ఆసుపత్రిని రామగుండంలో ఏర్పాటు చేసి చూపిస్తామని, రోడ్లు, డ్రైనేజీలు ప్రతి ప్రాంతంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని, ముఖ్యంగా సింగరేణి నిధుల ద్వారా ఎస్టీపీలు, కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణాలకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని, చెప్పని పనులు కూడా చేసి చూపిస్తున్నామని తెలిపారు. తాము చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు దాదాపు రెండేళ్లలో పూర్తవుతాయని, ఇప్పుడు మాట్లాడుతున్న వారు కొంచెం ఓపిక పట్టి రెండేళ్ల తర్వాత ఏం మాట్లాడుతారో అప్పుడు మాట్లాడాలని సూచించారు. మాంచెస్టర్ ఆఫ్ ఇండియా గా రామగుండం ప్రాంతం అభివృద్ధి చెందుతున్న క్రమంలో, పటిష్టమైన రాజకీయ పోరాటాలు లేకపోవడం ద్వారా ఈ ప్రాంతం పూర్తిగా అభివృద్ధికి దూరమై చీకటి మయంగా మారిందని రాజ్ ఠాకూర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకుడు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఈ ప్రాంత అభివృద్ధికి ఏం చేశాడో స్పష్టమైన వివరణ ఇస్తారా అని సవాలు విసిరారు. అభివృద్ధి వైపు తీసుకు వెళ్లాల్సిన రామగుండం ప్రాంతాన్ని బొందల గడ్డగా మార్చేందుకు ప్రతిపక్ష పార్టీల నాయకులు కుట్రలు చేస్తున్నారని, ఇక్కడి నుంచి వలసలు పోతున్నారంటూ తప్పుడు సంకేతాలు ఇవ్వడం ద్వారా ఈ ప్రాంతానికి నష్టం జరుగుతుందని అన్నారు. సింగరేణి సంస్థకు సంబంధించిన అతి విలువైన స్థలాలను కొంతమంది ప్రైవేటు వ్యక్తులు కొన్ని ఏండ్లుగా అనుభవిస్తుంటే గత పాలకులు కళ్లుండీ చూడలేని కబోదులుగా ఉన్నారని, ఇప్పుడు ఆ స్థలాలను సింగరేణి యాజమాన్యం స్వాధీనం చేసుకుంటుంటే హర్షించాల్సింది పోయి వ్యతిరేకంగా మాట్లాడడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ ప్రాంతానికి రావలసిన పవర్ ప్రాజెక్టులను గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం రామగుండం ప్రాంతానికి రాకుండా అడ్డుకుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర ప్రభుత్వ పెద్దల సహకారంతో ఎన్టీపీసీ వారు రామగు ఒడంలో నెలకొల్పాల్సిన మూడు యూనిట్లకు అనుమతి తీసుకురావడం జరిగిందని, త్వరలోనే ఆ యూనిట్ల నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని చెప్పుకొచ్చారు. రామగు ఒడం మెడికల్ కళాశాల కు సంబంధించిన అంశంలో గత ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా కళాశాల ఏర్పాటుకు కేటాయి ఒచలేదని, సింగరేణి కార్మికులకు సంబంధించిన రూ.500 కోట్లతో నిర్మాణ పనులు ప్రారంభి ఒచుకోవడం నిజం కాదా అని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో రామగుండం ప్రాంతాన్ని మెడికల్ హబ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేయడం జరుగుతుందని ఇప్పటికే నర్సింగ్ కళాశాల వచ్చిందని, త్వరలో డెంటల్ కళాశాలను కూడా తీసుకువస్తామని అభివృద్ధి విషయంలో ఎక్కడ కూడా రాజీ పడే ప్రసక్తే లేదని మరో మారు ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ తేల్చి చెప్పారు.

# పంట పొలాల్లో కొంగల సందడి...

సూర్య గంభీరావుపేట

పచ్చని పంట పొలాలు , గలగల పారే సెలయేళ్లు, ఆకట్టుకునే చెట్ల కలయికతో ప్రకృతి ఎంత అందమైనదో చెప్పవచ్చు. అందులో భాగంగా రకరకాల పక్షులు ప్రకృతికి మరింత అందం తీసుకొస్తాయి. వీటిలో కొంగల విహారాన్ని చూస్తే ప్రకృతి ప్రేమికులు పరవశించి పోకుండా ఉండరు.గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో బుధవారం అలాంటి దృశ్యమే ఆవిష్కృతమైంది. గ్రామంలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో తెల్లని కొంగలు సందడి చేశాయి. రైతు పొలం దున్నుతుండగా గుంపులుగా వచ్చిన కొంగలు ఆహారం కోసం వెతకడం కనిపించింది.



# ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

## - రాజకీయ నేతల ఇళ్లకు అభిమానుల తాకిడి

సూర్య జిగిత్యాల



జగిత్యాల పట్టణంలో బుధ వారం నాడు 2025 నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలను పురస్కరిం చుకొని ప్రజలు సమీప ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దాంతోపాటు తమ అభిమాన నాయకులచే భారీ ప్లెక్సీలు ముద్రించి ప్రముఖ క్రీడలలో ఏర్పాటు చేశారు. పట్టణం అంతా ప్లెక్సీలమయంగా మారింది.అంతేకాకుండా సోషల్ మీడియా వేదికగా తమ తమ బంధుమిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుని ఆనందంలో మునిగితేలారు. అటు వివిధ శాఖల ఉద్యోగ, కుల సంఘాల నాయకులు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి కలిసి పూల బొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. దీంతో ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ నివాసాలు అభిమానులతో కిక్కిరిసిపోయాయి. ఇదిలావుంటే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ సంక్రాంతిని తలపించేలా మహిళలు తమ ఇళ్ల వాకిళ్లలో భారీ ముగ్గులు వేసి చూపరులను ఆకట్టుకున్నారు.

# ప్రమాదవశాత్తు బావిలో పడి వలస కూలీ మృతి

సూర్య గంగాధర



గంగాధర మండలం గట్టుభూత్కూర్ గ్రామం లో మరస్కోలే గోవిందరావు (60) వలస కూలీ ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి మృతి చెందినట్లు ఎస్సై నరేందర్ రెడ్డి తెలిపారు.వివరాల ప్రకారంగా మహారాష్ట్ర లోని కర్జన జిల్లా చంద్రాపూర్ మండలం, కొత్తాడ గ్రామం మృతుడు కుటుంబంతో గంగాధర మండలం గట్టు బూత్కూరు గ్రామంలో గత సంవత్సర కాలం నుండి కరీంనగర్ చెందిన జలగం నర్సింగ రావు చెందిన కోళ్ళఫారం యందు పనిచేస్తూ అక్కడే జీవిస్తున్నట్లు తెలిపారు.. ఈ క్రమంలో బుధవారం మేక పిల్లలకి సుబాబ్ చెట్ల కొమ్మలను మేత కొరకు తీసుకొని వస్తా అని చెప్పి వెళ్లి ప్రమాద వశాత్తూ కాలు జారి బావిలో పడిపోయి మరణించాడని పిర్యాదుదారు పేర్కొన్నట్లు తెలిపారు. మృతుని భార్య మరస్కోలే చంద్రకళ ఫిర్యాదు మేరకు దరఖాస్తు తీసుకొని కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించిన్నట్లు పేర్కొన్నారు

# చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచిన గట్టు బాబు

సూర్య తిమ్మాపూర్



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామానికి చెందిన పోలవేణి గట్టు బాబు ఇటీవల సిరిసిల్ల జిల్లా వెంకట్రావుపల్లి లో కారు ప్రమాదం జరుగగా ఒకరు మృతిచెందగా ముగ్గురు కరీంనగర్లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతుండగా శనివారం అత్యవసర చికిత్స నిమిత్తం గట్టు బాబును హైదరాబాద్ లోని హాస్పిటల్ కు తరలించారు చికిత్స పొందుతూ బుధవారం ఉదయం తుది శ్వాస విడిచారని డాక్టర్లు తెలిపారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సూర్య కోనరావుపేట



కోనరావుపేట మండలం వెంకట్రావుపేటలో సింగిల్ విండో డైరెక్టర్ పల్లం సత్తయ్య ఇటీవల మృతి చెందగా బుధవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఆయన వెంట మార్కెట్ కమిటీ ఛైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా,మార్కెట్ వైస్ ఛైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్,నాయకులు పల్లె రవీందర్ రెడ్డి,పల్లం నర్సయ్య,మంతెన మల్లేశం తదితరులు ఉన్నారు.